# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

**One Day Guest Lecture on**

**BIG DATA ANALYTICS AND ITS ASSOCIATED SKILLS**

**Organized by Dept. of Computer Applications - MITS**

**11 April 2017**




***Report Submitted by:*** **Dr V L Pavani, Asst Professor & Head, Dept of Computer Applications - MITS**

**Resource Person: Dr A P Siva Kumar, Asst Professor, Dept of CSE, JNTUA, Anantapuramu**

**Target Audience: Final Year MCA Students**

A one-day guest lecture on "BIG DATA ANALYTICS AND ITS ASSOCIATED SKILLS" for the final year MCA students organized by the Department of Computer Applications was held at Madanapalle Institute of Technology and Science on April 11, 2017.

Dr A P Siva Kumar, the resource person, started the guest lecture interactively with the simple examples and fundamentals of Big Data. Before explaining the deep concepts of Big Data, he posed a variety of questions like how the data is generating. He further asked to predict how much data is generating per second, how to use this data in a smarter way to do smart business, etc. in order to identify the subject level knowledge of students.

Based on the response from the students, he made them analyse how big the data is and continued with the importance of big data analytics. Later the session continued with the applications. He also focused on what challenges business organizations are facing and how big data will drive a big change. Later his presentation continued by explaining the tools that are used in big data analytics by focusing mainly on Hadoop.

In the afternoon session, the resource person focused mainly on the associated skills required for big data analytics. He also taught the students how to perform self-analysis by applying analytics. He also explained how small and big organizations are doing smart business by using big data and its associated analysis. In the last session, he inspired the students by giving a special training on personality development and interview tips by sharing his experience with live examples since he had also worked in Training and Placement Cell.

**Paper Clips:**

## 'బిగ్ డేటాపై అవగాహన పెంచుకుంటే విద్యార్థులకు భవిష్యత్తు'



*మిట్స్ కళాశాలలో బిగ్‌డేటాపై అవగాహన కల్పిస్తున్న జెఎన్‌టియు ప్రొఫెసర్ శివకుమార్*

మదనపల్లె, ఏప్రిల్ 11: బిగ్ డేటాపై సాంకేతిక విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు నిరంతరం పరిశోధనలు చేయడం ద్వారా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవచ్చని అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం సిఎస్‌ఇ ప్రొఫెసర్ డాక్టర్ ఎపి శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసిఎ విద్యార్థులకు బిగ్‌డేటా అనలటిక్స్ అండ్ ఇట్స్ అసోసియేటెడ్ స్కిల్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జెఎన్‌టియు ప్రొఫెసర్ మాట్లాడుతూ కంప్యూటర్స్ సైన్స్ రంగంలో ప్రస్తుతం బిగ్‌డేటాపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు. నిజజీవితంలో ఈ బిగ్‌డేటాను మెడికల్ రంగంలో నుంచి బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్ తదితర వాటిలో ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగ అవకాశాల్లో బిగ్‌డేటాపై ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. జీవితంలో పరిస్థితుల ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకోవాలన్నా ఈ బిగ్‌డేటా ప్రధానం అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులు ఎక్కువ పట్టు సాధించాలని, ప్రతి కంపెనీలోను ఇంగ్లీష్ ఏ విధంగా మాట్లాడుతున్నారో అని పరిశీలిస్తారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీపై ఎక్కువ దృష్టి సారించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, డాక్టర్ గంగాదేవి, డాక్టర్ పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిగ్‌డేటా ఉద్యోగాల గని



మిట్స్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శివకుమార్

**మదనపల్లె టౌన్:** బిగ్‌డేటా ఉద్యోగాల గని అని అనంతపురం జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఏపీ శివకుమార్ అన్నారు. మదనపల్లె దగ్గరున్న అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిగ్‌డేటాపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవడానికి బిగ్‌డేటా ఉపయోగపడుతుందన్నారు. గూగుల్ సెర్చ్‌లో కావాల్సిన సమాచారం కొట్టగానే పేజీలకు పేజీలు రావడానికి బిగ్‌డేటానే కారణమన్నారు. కంప్యూటర్ సైన్స్ రంగంలో దీనిపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. మెడికల్, బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్ తదితర వాటిలో దీని హవా నడుస్తోందన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ఉద్యోగాలకు కొదవ లేదన్నారు. భవిష్యత్ బాగుంటుందన్నారు.

సాక్షి Wed, 12 April 2017
epaper.sakshi.com//c/18239388

### ఒత్తిడి అధిగమిస్తే

## ఉద్యోగాలు సొంతం



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ శివకుమార్

**కురబలకోట:** విద్యార్థులు ఒత్తిడిలను అధిగమిస్తే ఉద్యోగావకాశాలను సొంతం చేసుకోవచ్చని రిసోర్సుపర్సన్ డాక్టర్ పి.శివకుమార్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో బిగ్‌డేటా అనాలసిస్ అండ్ ఇట్స్ అసోసియేటెడ్ స్కిల్స్ అనే అంశంపై ఎంసీఏ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ రంగంలో బిగ్‌డేటాపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. నిజ జీవితంలో మెడికల్, బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్ మొదలైన వాటిలో దీనిని ఎక్కువ గా వినియోగిస్తున్నారన్నారు. ఎక్కువగా ఉద్యోగావకాశాలు ఈ రంగంలో ఉన్నాయని ఈరంగంలో నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు సబ్జెట్‌లపై పట్టు సాధించి ఇంగ్లీషు భాషపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డాక్టర్ గంగాదేవి, పావనిలు తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రజ్యోతి Wed, 12 April 2017
epaper.andhrajyothy.com//c/18239031